


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 249 | మంగళవారం 26 మే 2026 | పేజీలు 8 | వెల : 05


## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

- ద్రవ్యోల్బణ మనిషి మోదీ: రాహుల్ ఫైర్
- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్‌లో పోస్టులు చేసిన కాంగ్రెస్ నాయకులు



## నీట్ గుణపాఠాలు నేర్చుకోవడం లేదు

- నీట్ పేపర్ లీక్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ
- కేంద్రం, ఎన్టీఏ, సీబీఐలకు నోటీసులు జారీ
- 2024 మార్గదర్శకాల అమలుపై అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశం
- మళ్లీ పరీక్ష నిర్వహణపై పిటిషనర్ల డిమాండ్





## పద్మ పురస్కారాల ప్రదానం

- ధర్మేంద్ర తరఫున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని
- క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్



## మరోసారి భారీగా పెరిగిన ధరలు

- విజయవాడలో లీటర్ పెట్రోల్ రూ.117.19, డీజిల్ రూ.104.88
- రాష్ట్రంలో పెట్రో భారం - మరోసారి పెరిగిన ధరలు
- పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెంపు
- రెండు వారాల వ్యవధిలో నాలుగోసారి పెంపు

**అమరావతి**

దేశవ్యాప్తంగా చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. ప్రధాన ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వినియోగదారులపై నాలుగోసారి ధర పెంపు నిర్ణయాన్ని అమల్లోకి తీసుకొచ్చాయి. పది రోజుల వ్యవధిలోనే లీటరు పెట్రోలుపై 8 రూపాయల 2 పైసలు, డీజిల్ పై 7 - మిగతా3లో

# పరిశ్రమల రంగం మరింత బలోపేతం



- కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో స్మార్ట్ విలేజ్ సెంటర్ కేంద్రాలు
- 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ఈ ఏడాది 5 లక్షల డ్వాక్రా మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తాం
- చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా ఎంఎస్ఎంఈలు మార్చేస్తాయి
- దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదే
- విజయవాడ 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్-2026'లో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పి స్తున్న రంగం ఇదేనని అన్నారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీతోపాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చా మని సీఎం వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదిక పైకి వచ్చాయన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద - మిగతా3లో



## రైతులకు తమిళనాడు సీఎం విజయ్ గుడ్‌న్యూస్..

- సహకార బ్యాంకులో వ్యవసాయ రుణాలు రద్దు
- ఈ పథకం వర్తించని ధనిక రైతులకు కూడా రూ.5,000 సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం
- ది కూడా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికే..

# గోదావరి పుష్కరాలు కాలుష్యరహితం

- గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్
- పడవలో ప్రయాణించి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..?
- భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి'



**రాజమహేంద్రవరం**

గోదావరి పుష్కరాలు ఈసారి కాలుష్యత రహితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదా వరి పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. 'గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక - మిగతా3లో



## విద్యార్థుల ప్రయోజనాలు, వారి ఆరోగ్యమే అన్నింటికంటే ముఖ్యం

- నీట్ పరీక్షపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ..!
- అభ్యర్థుల సౌకర్యార్థం సురక్షితమైన తాగునీరు, కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- పరీక్ష నిర్వహించే రోజున అంటే జూన్ 21న అభ్యర్థుల కోసం తగిన రవాణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేలా..

# రాష్ట్రంలో విభిన్న వాతావరణం

- ఓ వైపు భానుడి భగభగలు
- మరో వైపు ఆకస్మిక వానలు
- ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ సరళిలో మార్పులు
- భారీ వర్షాలు , ఈదురు గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది
- సతమతమవుతున్న ప్రజలు



**అమరావతి**

ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రమంతటా భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. ఈ కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమ య్యాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాపాతం నమోదైంది. పాడేరు, హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల్లో వీచిన తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా బీభత్సం సృష్టించింది. వర్షం తీవ్రత కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. - మిగతా3లో



## యూపీ అసెంబ్లీ, సెక్రటేరియట్‌పై దాడికి ఉగ్రవాదుల కుట్ర

- 'ఎర్రకోట' పేలుడు కేసు దర్యాప్తులో షాకింగ్ నిజాలు
- లఖ్‌నవూలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదుల స్కెచ్
- రెక్కీ నిర్వహించిన ముష్కర డాక్టర్ల ముఠా
- ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూసిన నిజాలు

# గోదావరి పుష్కరాలు.. కాలుష్యరహితం

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వండి. ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి' అని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. గోదావరి గట్ల సుందరీకరణ పనులు ఎంతవరకు వచ్చాయనేది, పుష్కరాల నేపథ్యంలో గట్లను ఎలా తీర్చిదిద్దబోతున్నది అధికారులు వివరించారు. ఈ సందర్భంగా చింతలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా రాజమహేంద్రవరం మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. నది తీరంలో జరుగుతున్న కాలుష్యం తీరును స్వయంగా చూశారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను వేరు చేసే విధానాన్ని చూశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలిస్తూ 'గోదావరిలోకి రోజువారీ సుమారుగా 55 ఎం. ఎల్. డి. (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగునీరు వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ మురుగు నీటిని శుద్ధి చేసే విధానం శాస్త్రీయంగా జరగాలి. మురుగు నీటిని నేరుగా గోదావరిలోకి వదలడం వల్ల జలాలు కలుషితం అవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై దృష్టి సారించాలి. గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడే, గోదావరి నది తీరాన్ని కాపాడే మంచి పనులకు ఉపయోగించుకోవాలి. మొదట కాలుష్యకారక అంశాలపై పూర్తిస్థాయి ఆడిట్ జరగాలి.. తర్వాత దానిని ఎలా అధిగమించాలి అనే అంశాల పట్ల దష్టి సారించవచ్చు. కేవలం లెక్కలతో సరిపెట్టకుండా పూర్తి స్థాయి యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్దాం. కేంద్ర జల శక్తి ద్వారా ఎన్.ఆర్. సి. పి. నిధులు రూ. 416 కోట్లలో రూ. 95 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చాయి. ఈ నిధులతో కొత్త ట్రీట్మెంట్ ప్లాంట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో



నిర్మించాలి. పూర్తిస్థాయిలో మురుగు లేకుండా జలాలను గోదావరిలోకి విడిచిపెట్టి బాధ్యతను తీసుకోవాల"ని ఆదేశించారు. ఆంధ్రపేపర్ మిల్స్ కాలుష్య జలాలు గోదావరిలోకి విడుదల మీద ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య నుంచి వివరాలు అడిగారు. ప్రస్తుతం పేపర్ మిల్లు ద్వారా బయటకు వచ్చే వ్యర్థాలను దూరంగా లంకల్లో విడిచి పెడుతున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆ కంపెనీ మరో ప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఆలోచిస్తుందని ఆయన తెలియజేశారు. ప్రత్యామ్నాయ పనులు వేగంగా జరిగేలా చూడాలని, అప్పటివరకు మరో శుద్ధి ప్లాంట్ నిర్మించుకునేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు. బోటులో ప్రయాణిస్తున్న దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే వరకు గోదావరి కాలుష్య నివారణకు తీసుకోబోతున్న చర్యలను పవన్ కళ్యాణ్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ గారు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శ్రీ బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిషోర్, రాజమండ్రి నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఉన్నారు.

## జూన్ నుంచి అందుబాటులోకి

# భోగాపురం ఎయిర్ పోర్టు

**శ్రీకాకుళం :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.

జూలై నుంచి సింగపూర్ కు

ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని వారాల్లోనే ఈ ఎయిర్‌పోర్ట్



ప్రజలకు అందుబాటులోకి రానుందనే వార్త ప్రాంత ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. జూలై తొలి వారంలోనే విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జూలై 5న ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జూలై 8 నుంచి పూర్తి స్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అంతర్గతంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ప్రత్యేకతగా మారింది. జూలై 4న అల్లూరి జయంతి ఉండటంతో, మరుసటి రోజే విమానాశ్రయం ప్రారంభం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు భావోద్వేగపూరితమైన అంశంగా మారుతోంది. ఒకవైపు అల్లూరికి ఘన నివాళి, మరోవైపు ప్రాంత అభివృద్ధికి భారీ అడుగు అనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం తర్వాత విశాఖపట్నం విమానాశ్రయం భవిష్యత్తుపై కూడా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ నేవీ ఆధీనంలోని ప్రాంతంలో ఉండటంతో విస్తరణకు పరిమితులు ఉన్నాయి. ఈ కారణంగానే కొత్త అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం అవసరం చాలా కాలంగా ఉందని అధికారులు చెబుతున్నారు. భోగాపురం ప్రారంభమైతే ప్రధానంగా అంతర్జాతీయ, దేశీయ విమానాల రాకపోకలు అక్కడికే మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు కొత్త విమానాశ్రయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ సహా మరికొన్ని సంస్థలు జూలై నుంచి భోగాపురం నుంచే సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం. దీంతో ప్రయాణికులు కూడా కొత్త ఎయిర్‌పోర్ట్‌కు అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ చుట్టూ మరో రాజకీయ చర్చ కూడా మొదలైంది. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఎయిర్‌పోర్ట్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెబుతున్నారు. గత రెండేళ్ళుగా ఆయన ఈ ప్రాజెక్ట్ పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే త్వరలో కేంద్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న వార్తలతో అప్పటికీ ఆయన అదే శాఖలో కొనసాగుతారా లేదా అనే చర్చ మొదలైంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుందని భావిస్తున్నారు.

# అడ్మినిస్ట్రేషన్ లో లోకేష్ మార్క్

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రభుత్వంపై విమర్శలు వచ్చే అంశాల్లో కేవలం రాజకీయ సమాధానాలకే పరిమితం కాకుండా, అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించి వెంటనే పరిష్కారం చూపించే విధానాన్ని లోకేశ్ అనుసరిస్తున్నారని అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయి దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మాజీ సీఎం జగన్‌ను కలిసి యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లో తమకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ దివ్యాంగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటన రాజకీయంగా చర్చకు దారి తీసింది. అయితే సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో అధికార పార్టీ ప్రతిపక్షంపై విమర్శలు చేయడం లేదా రాజకీయంగా ఎదురుదాడి చేయడం సహజం. కానీ ఈ అంశంలో లోకేశ్ వ్యవహరించిన తీరు భిన్నంగా ఉందని చెబుతున్నారు. విద్యాశాఖ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన లోకేశ్, సమస్య ఎందుకు వచ్చింది? ఎక్కడ లోపం జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఆరా తీశారని సమాచారం. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో దివ్యాంగులు ప్రతిపక్ష నేతను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారనే చర్చ సాగుతోంది. కేవలం రాజకీయ పరమైన నష్టం కాకుండా, ప్రజలకు న్యాయం ఆలస్యం కావడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు. దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. పనిచేస్తున్న సమయంలో దివ్యాంగులు ప్రతిపక్ష నేతను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారనే చర్చ సాగుతోంది. కేవలం రాజకీయ పరమైన నష్టం కాకుండా, ప్రజలకు న్యాయం ఆలస్యం కావడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు. దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను

## పరిశ్రమల రంగం మరింత బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సీఎం సూచించారు. 500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామన్నారు. 200 కోట్లతో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నాని చంద్రబాబు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏంఎస్‌ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వంద పార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు.

**మహిళల సంఘాల వద్ద 28 వేల కోట్ల కార్పస్ ఫండ్**

శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని అన్నారు. 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యుర్లుగా మారుస్తామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామన్నారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ దీనిని అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందన్నారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్‌ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

**ఎలక్ట్రికల్ ఉత్పత్తులను తిలకించిన సీఎం**

అంతకుముందు విజయవాడ మీవీజు గ్రోత్ సమ్మిట్ 2026లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఞ×ఌ లోని వివిధ స్టార్టప్ సంస్థలు రూపొందించిన టెక్నాలజీ ఎనేబుల్డ్ హ్యాండ్, వీరపనేనిగూడెంలో డిఫెన్స్ ఉత్పత్తుల, మచిలీపట్నంలోని బీహెచ్‌ఈఎల్ తయారు చేసిన ఎలక్ట్రికల్ ఉత్పత్తులను సీఎం తిలకించారు. డ్రోన్ బోట్స్ సహా గిరిజనులు సాగు చేస్తోన్న కొండ చీపురు గడ్డి ఉత్పత్తులను ఆయన పరిశీలించారు.

## రాష్ట్రంలో విభిన్న వాతావరణం

-మొదటిపేజీ తరువాయి

మార్కాపురం జిల్లాలోని యర్రగొండపాలెంలో, బలమైన ఈదురుగాలులతో పాటు వడగళ్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఉక్కపోతతో సతమతమవుతున్న స్థానికులకు, ఈ వర్షంతో కొంత ఉపశమనం లభించింది. త్రిపురాంతకం మండలంలోని మేడపి వద్ద ఉన్న టోల్ ప్లాజా పైకప్పు కూలిపోయింది. అదృష్టవశాత్తు, ప్రమాదం జరిగిన సమయంలో అక్కడం ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రస్తుతం వాహనాల రాకపోకలను టోల్ ప్లాజా పక్కనే ఉన్న సర్వీసు రోడ్డు ద్వారా మళ్లిస్తున్నారు.

**కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి**

కర్నూలులో వీచిన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. కర్నూలు కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే పలు భారీ వృక్షాలు కూలిపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కూలిన చెట్లు కార్లు, ద్విచక్ర వాహనాలపై పడ్డాయి. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం, చల్లదనాన్నిచ్చే పందిరి కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి.

**విద్యుత్ కోతలపై స్పందించిన మంత్రి**

భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే స్పందించారు. ఆయన క్షేత్రస్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాలుల తీవ్రతను తట్టుకోలేక చెట్లు, డిస్ప్లే హోర్డింగ్‌లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. వివిధ ప్రదేశాలలో లైన్లను క్లియర్ చేస్తూ, పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు వారు ఆయనకు తెలియజేశారు.

## మరోసారి భారీగా పెరిగిన ధరలు

-మొదటిపేజీ తరువాయి

రూపాయల 91 పైసలు భారం మోపాయి. తాజాగా ఉదయం ఆరు గంటల నుంచి పెట్రోలు లీటరుపై 2 రూపాయల84 పైసలు, డీజిల్ లీటరుపై 2 రూపాయల 86 పైసలు పెంచాయి. రాష్ట్రంలో లీటరు పెట్రోలు ధర 118 రూపాయలకు చేరింది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో ఈ ధర వంద రూపాయలు దాటింది.

**లీటర్ 100 మార్కును దాటేసింది**

దేశవ్యాప్తంగా చమురు మంటలు సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. చమురు మార్కెటింగ్ కంపెనీలు ధరల బాదుడును తీవ్రం చేశాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే వరుసగా నాలుగు విడతలుగా ధరలను పెంచుకుంటూ పోవడంతో ఇంధన ధరలు సరికొత్త రికార్డులను తాకాయి. ఈ తాజా వడ్డనతో దేశ రాజధాని ఢిల్లీలోనూ లీటర్ పెట్రోల్ ధర వంద రూపాయల మార్కును దాటేసింది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. అంతర్జాతీయ పరిణామాల కారణాన్ని చూపించి చమురు కంపెనీలు తొలిసారిగా మే 14వ తేదీ అర్ధరాత్రి నుంచి ధరల పెంపునకు తెరలేపాయి.



రెండో విడతగా కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే మే 18 నుంచి రెండోసారి ధరలు పెంచాయి. ఈనెల 22న మూడో విడతగా ధరల్లో సవరణ చేశాయి. తాజాగా ఇవాళ ఉదయం నుంచే అమలులోకి వచ్చేలా లీటరు పెట్రోలుపై 2 రూపాయల 84 పైసలు, డీజిల్ పై 2 రూపాయల 86 పైసలు చొప్పున పెంచుతూ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.


**భారీ హెచ్చుతగ్గులు**

పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ యుద్ధ పరిణామాలు కమ్ముకోవడానికి ముందుతో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్ లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరల్లో భారీ హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి. యుద్ధానికి ముందు ఫిబ్రవరి నాటికి అంతర్జాతీయ మార్కెట్?లో చమురు ధరలు చాలా వరకు అదుపులోనే ఉండేవి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ప్రతి బారెల్?కు సగటున 65 డాలర్ల నుంచి 72 డాలర్ల మధ్య స్థిరంగా కొనసాగింది. ఆపై పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో సప్లై చైన్ దెబ్బతినే ప్రమాదం వాటిల్లడంతో ముడిచమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఏప్రిల్ ఆఖరి నాటికి ఏకంగా 124 డాలర్ల నుంచి 126 డాలర్ల గరిష్ఠ స్థాయికి దూసుకెళ్లింది. అంటే దాదాపు 75 శాతం పైగా ధర పెరిగింది. ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల సంకేతాలు, దౌత్యపరమైన వ్యూహాలు ఫలించవచ్చనే ఆశాభావంతో క్రూడ్ ధరలు గరిష్ఠ స్థాయిల నుంచి కొంత మేర తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బారెల్‌కు 98.15 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గరిష్ఠ స్థాయి 126 డాలర్లు నుంచి క్రూడ్ ఆయిల్ కొంత తగ్గినప్పటికీ, యుద్ధానికి ముందున్న సాధారణ ధర 70 డాలర్లు పోలిస్తే ఇది ఇప్పటికీ చాలా ఎక్కువ. దీనివల్ల లీటరు పెట్రోలుపై 38 రూపాయలు, అలాగే లీటరు డీజిల్‌పై 13 రూపాయల చొప్పున నష్టాలను ఎదుర్కొంటున్నట్లు చమురు కంపెనీలు వెల్లడించాయి. గతంలో రేట్లను స్థిరీకరించడం వల్ల వచ్చిన ఈ నష్టాల భర్తీ కోసమే ఇప్పుడు వరుసగా ధరలను పెంచాల్సి వస్తోందని అవి సమర్థించుకుంటున్నాయి. **ఉపశమనం కోరుతున్న జనాలు** వరుసగా పెరుగుతున్న ఈ ధరలు రవాణా రంగాన్ని కోలుకోలేని దెబ్బతీసేలా ఉన్నాయని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వాణిజ్య రవాణా భారమైంది. డీజిల్ ధరలు సెంచరీ దాటి దూసుకుపోతుండటంతో లారీలు, నిత్యావసరాల, రవాణా వాహనాల ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. దీని ప్రత్యక్ష ప్రభావం సామాన్యుడి వంటగదిపై పడనుందని, కూరగాయలు, పప్పుధాన్యాల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పన్నుల తగ్గింపు ద్వారా అయినా ఉపశమనం కలిగించాలని సూచిస్తున్నారు. డాలర్ల నుంచి 72 డాలర్ల మధ్య స్థిరంగా కొనసాగింది. ఆపై పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో సప్లై చైన్ దెబ్బతినే ప్రమాదం వాటిల్లడంతో ముడిచమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఏప్రిల్ ఆఖరి నాటికి ఏకంగా 124 డాలర్ల నుంచి 126 డాలర్ల గరిష్ఠ స్థాయికి దూసుకెళ్లింది. అంటే దాదాపు 75 శాతం పైగా ధర పెరిగింది. ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల సంకేతాలు, దౌత్యపరమైన వ్యూహాలు ఫలించవచ్చనే ఆశాభావంతో క్రూడ్ ధరలు గరిష్ఠ స్థాయిల నుంచి కొంత మేర తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బారెల్‌కు 98.15 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గరిష్ఠ స్థాయి 126 డాలర్లు నుంచి క్రూడ్ ఆయిల్ కొంత తగ్గినప్పటికీ, యుద్ధానికి ముందున్న సాధారణ ధర 70 డాలర్లు పోలిస్తే ఇది ఇప్పటికీ చాలా ఎక్కువ. దీనివల్ల లీటరు పెట్రోలుపై 38 రూపాయలు, అలాగే లీటరు డీజిల్‌పై 13 రూపాయల చొప్పున నష్టాలను ఎదుర్కొంటున్నట్లు చమురు కంపెనీలు వెల్లడించాయి. గతంలో రేట్లను స్థిరీకరించడం వల్ల వచ్చిన ఈ నష్టాల భర్తీ కోసమే ఇప్పుడు వరుసగా ధరలను పెంచాల్సి వస్తోందని అవి సమర్థించుకుంటున్నాయి. **ఉపశమనం కోరుతున్న జనాలు** వరుసగా పెరుగుతున్న ఈ ధరలు రవాణా రంగాన్ని కోలుకోలేని దెబ్బతీసేలా ఉన్నాయని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వాణిజ్య రవాణా భారమైంది. డీజిల్ ధరలు సెంచరీ దాటి దూసుకుపోతుండటంతో లారీలు, నిత్యావసరాల, రవాణా వాహనాల ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. దీని ప్రత్యక్ష ప్రభావం సామాన్యుడి వంటగదిపై పడనుందని, కూరగాయలు, పప్పుధాన్యాల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పన్నుల తగ్గింపు ద్వారా అయినా ఉపశమనం కలిగించాలని సూచిస్తున్నారు.

# పి హెచ్ సి ల్యాబొరేటరీ తనిఖీ

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**






సింహాద్రిపురం కదిలించే వార్త మే 25

సింహాద్రిపురం మండల పరిధిలోని కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి హెచ్ సి) సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తనిఖీ చేశారు. ఈ నెలలో మలేరియా, డెంగ్యూ కేసులు ఏమైనా నమోదయ్యాయా అని ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరితగతిన నిర్ధారణ పరీక్షలు: వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అలసత్వం వహించకూడదని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి, మలేరియా లేదా డెంగ్యూ ఉందో లేదో త్వరితగతిన నిర్ధారించాలని తెలిపారు.. రిపోర్టుల సేకరణ: పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఎవరికైనా డెంగ్యూ, మలేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. ల్యాబ్ నిర్వహణ: ల్యాబొరేటరీలో పరీక్షలకు సంబంధించిన కెమికల్స్, కిట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, స్టాక్ నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు. ప్రజల్లో అవగాహన: దోమల నివారణకు, పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు ప్రాధాన్యత ఇచ్చేలా హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సిద్దయ్య పిలుపునిచ్చారు.

# వైసీపీ నేతల అబద్ధాలరాజకీయాలు ఇక చెల్లవు

**- ప్రజల డబ్బులు దోచుకుని ఇప్పుడు నీతులు చెబుతున్నారా..?**

**- అసంపూర్తి ఇళ్లపై సమాధానం చెప్పాలి టీడీపీ ఫైర్**



వేముల కదిలించే వార్త మే 25

వేముల మండలంలో వైసీపీ నాయకుల విమర్శలకు టీడీపీ నేతలుమాజీ చైర్మన్ సత్యమారెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతు కృపానగర్ జగనన్న లేఅవుట్‌లో కాంట్రాక్టర్ రాఘవరెడ్డి 41 ఇళ్ల నిర్మాణం పేరుతో లబ్ధిదారుల నుంచి ఒక్కింటికి ?35,000 చొప్పున వసూలు చేసి కూడా ఇళ్లు పూర్తి చేయకుండా వదిలేశారని కాంట్రాక్టర్ రాఘవరెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రభుత్వం నుంచి 59,87,795 లక్షల రూపాయలు తీసుకున్నారు..లబ్ధిదారుల నుంచి 35000 చొప్పున 14,70,000/-డబ్బులు కూడా తీసుకున్నారు..కానీ ఒక్క ఇల్లు కూడా పూర్తిగా ఇవ్వలేదు.."ప్రజల కష్టార్జిత డబ్బులు ఎక్కడికి పోయాయి..?" అని ప్రశ్నించారు.ఇళ్లు పూర్తి చేయాలి.. లేకపోతే లబ్ధిదారుల నుంచి తీసుకున్న ప్రతి రూపాయి తిరిగి ఇవ్వాలి" అంటూ హెచ్చరించారు.పార్థసారధి రెడ్డి వాస్తవాలు మాట్లాడితే భయపడుతున్నారా.? వ్యక్తిగత విమర్శలు చేసి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం ఆపాలి" అన్నారు.జడ్పిటిసి బయపరెడ్డి వాస్తవాలు చూడుపులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది టీడీపీ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు.రైతులకు నీళ్లు అందించేందుకు కాలువల పూడికతీత,పంప్ హౌస్ మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం టీడీపీ నేతలుహనుమంతరెడ్డి, ఓబుల్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ.ప్రజలను మోసం చేసి ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటైపోయింది" అన్నారు.టీడీపీ కార్యకర్తలు బెదిరింపులకు భయపడరు.. ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం" అని హెచ్చరించారు. అనంతరం కృపానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన టీడీపీ నాయకులకు పలువురు లబ్ధిదారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బులు తీసుకుని ఇళ్లు మధ్యలో వదిలేశారు.. అడిగితేచేతులెత్తేశారు" అంటూ బాధితులు వాపోయారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలి**

**- తొండూరు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం**



పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్

తొండూరు కదిలించే వార్త మే 25 : కడప జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం తొండూరు పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్,డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి ఎస్సై ఘణ మద్దిలేటి పాల్గొన్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని శాంతి కమిటీ సభ్యులకు పై అధికారుల ఆదేశాలను వివరించారు. ఆ ప్రాంతంలో మత సామరస్యాన్ని,శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని, అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ మురళీ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లింలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దళితులకు ఇళ్ల పట్టాలిచ్చి ఆదుకోవాలి:

**- ఎస్సీ సంక్షేమ సంఘం డిమాండ్**



కడప మే 25 కదిలించే వార్త

వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయినాథపురం 'కొత్త కొట్టాలు' గ్రామంలో గత నాలుగు దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద దళిత కుటుంబాలకు తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, వారిపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విలియమ్ కలమలమిట్ట డిమాండ్ చేశారు. సోమవారం కడపలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (జేసీ) శ్రీమతి నిధి మీనన్ గారిని కలిసి కొత్త కొట్టాలు గ్రామస్తుల సమస్యలపై ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలియమ్ కలమలమిట్ట మాట్లాడుతూ.. సర్వే నంబర్ 108 లో అన్ని వర్గాల వారికి ప్రభుత్వ ఇంటి స్థలాలను మంజూరు చేసిన అధికారులు, కేవలం దళితులు అనే వివక్షతో ఈ 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న ఎస్సీ కుటుంబాలకు స్థలాలు ఇవ్వకపోవడం నిజంగా బాధాకరమన్నారు. 2024 వ సంవత్సరంలో మార్చి నెలలో కొందరు దుండగులు వీరి ఇళ్లకు నిప్పు పెట్టి సర్వస్వాన్ని బూడిద చేయగా, ఆ ఘోర కలియుగం నుండి తేరుకుని బాధితులు ఇళ్లను పునర్నిర్మించుకుంటున్న తరుణంలో కొందరు స్థానిక నాయకులు, స్వార్థపరులైన అధికారులు చేతులు కలిపి దళితులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలు కట్టుకుంటున్న బేస్‌మెంట్లు, గోడలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆ స్థలాన్నే నమ్ముకుని బతుకుతున్న ఈ నిరుపేదలకు మానవతా దృక్పథంతో రక్షణ కల్పించాలని, వారు నివసిస్తున్న చోటనే పూర్తి నివాస హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని జేసీ గారిని సాదరంగా అక్కడి ప్రజల సమస్యలను వివరించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

**- ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్**



కడప మే 25 కదిలించే వార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కడప నగరంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు పి జి ఆర్ ఎస్ లో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపార కేంద్రంగా మారుస్తూ ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తున్నారని స్థానికంగా ఉన్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అయితే ఇప్పటికే అడ్మిషన్స్ ఫీజులు పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్నారు. పాఠ్యపుస్తకాలు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు రక్త మాంసాలు పీల్చే విధంగా నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఏ క్యాంపస్ రకరకాల పేర్లతో మైమరిపిస్తున్నారన్నారు. కావున స్థానికంగా ఉన్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు యశ్వంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్త మే 25

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి.

**- ఎస్సై తిరుపాల్ నాయక్.**



వేంపల్లె కదిలించే వార్త మే 25వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై తిరుపాల్ నాయక్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో, పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రతి సందర్భంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకట సుబ్బయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంత పద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించండి.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త మే 25

వేంపల్లె పాపాగ్ని నదీ తీరాన ఎద్దుల కొండపై వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు ఇప్పించాలని భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషన్ రెడ్డి తో కలసి టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ ఎద్దులకొండపై దాదాపు 200సంవత్సరాలకు పూర్వం వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం గా వెలుగొందిన ఆలయం శిధిలావస్థకు చేరడంతో కొంతమంది భక్తులు వారి సొంత నిధులతో ఆలయాన్ని నిర్వహించే వారిని అన్నారు. ఏడుకొండలలో ఒకటిగా ఉన్న వృషభద్రి కొండపై ఉన్న ఈ ఆలయానికి నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు.త్వరలోనే టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని భానుప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ ఎద్దుల ప్రసాద్, కంతూరి కుమార్,నామా చంద్రశేఖర్, లింగారెడ్డి శంకర్ రెడ్డి పెద్దిరెడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం.



వేంపల్లె కదిలించే వార్త మే 25 పులివెందుల పట్టణంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన బి ఎల్ ఎ ల సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి హాజరయ్యారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి బి ఎల్ ఎ ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి ఓటర్‌ను గుర్తించి సరైన వివరాలతో జాబితాలో నమోదు చేయాల్సిన బాధ్యతపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.సార్ ప్రక్రియను కేవలం ఎన్నికల కార్యక్రమంగా కాకుండా, పార్టీ సంస్థాగత బలోపేతానికి ఒక అవకాశంగా తీసుకోవాలని సూచించారు.బూత్ స్థాయిలో సమన్వయం, డేటా ఖచ్చితత్వం, ప్రజలతో నిరంతర సంబంధం వంటి అంశాలపై సవివరంగా వివరించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి బి ఎల్ ఎ సమర్థవంతంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె నుండి జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్రబాబు రెడ్డి,వైస్ ఎంపీపీ బాబా షరీఫ్, మరియు జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు రహంతుల్లా ఖాన్ మరియు వేంపల్లె మండల వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వైసీపీ వ్యాఖ్యలు అర్థరహితం

**వేముల కదిలించే వార్త మే 25**

ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక వైఎస్సార్సీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు.టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని పేర్కొన్నారు.సోమవారం వేములలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ సత్యమారెడ్డి,జిల్లా మాజీ కార్యదర్శి ఓబుల్ రెడ్డి యాదవ్, నాయునిచెరువు చైర్మన్ కూనపురి రాములు,కాంట్రాక్టర్ అన్నారెడ్డి గంగాధర్ రెడ్డి,పులివెందుల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చంద్రవర్ధన్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు హనుమంతరెడ్డి,మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యమారెడ్డి మాట్లాడుతూ కృపానగర్ లేఅవుట్‌లో 41 ఇళ్ల నిర్మాణ బాధ్యత తీసుకున్న పోరెడ్డి రాఘవరెడ్డి ప్రభుత్వం నుంచి 59,87,795 లక్షల నిధులు పొందడంతో పాటు లబ్ధిదారుల నుంచి ఒక్కింటికి రూ.35 వేల చొప్పున 14,70,000 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చిన నిధులను కూడా తీసుకున్నారని పేర్కొన్నారు.అయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అప్పగించలేదని విమర్శించారు. 41 ఇళ్లలో కేవలం 21 ఇళ్లను మాత్రమే 95 శాతం వరకు నిర్మించి మిగతా ఇళ్లను మధ్యలోనే వదిలేశారని ఆరోపించారు. వెంటనే గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని, లేదంటే ప్రజల నుంచి తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.పార్థసారధి రెడ్డి ఎక్కడ కూడా వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని మీ నాయకుడు చేసిన వ్యాఖ్యలకూ కౌంటర్ మాత్రమే ఇచ్చారని వ్యక్తిగత విమర్శలు చేయలేదని సత్యమారెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల్లో హుందాతనం అవసరమని వైఎస్సార్సీపీ నాయకులు వాస్తవాలపై మాట్లాడకుండా ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని అన్నారు.పార్థసారథి రెడ్డినీ చంపాలని అనేక మార్లు ప్రయత్నం చేస్తేనే రాజారెడ్డి హత్య జరిగిందనీ రాజారెడ్డి హత్యపై మాట్లాడే నాయకులు పేర్ల ఉమామహేశ్వర్ రెడ్డి హత్య ఘటనపై కూడా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయాలలో రాజకీయ కక్షసాధింపులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.రాజారెడ్డి హత్య కేసు తర్వాత పార్థసారధి రెడ్డి కుటుంబం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తుచేశారు.అలాగే పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావడంలో టీడీపీ ప్రభుత్వమే కీలక పాత్ర పోషించిందన్నారు. ఇప్పుడు మీ పార్టీలో ఉన్న అప్పటి మా ఇన్చార్జ్ సతీష్ రెడ్డి పులివెందుల ప్రాంత రైతన్న అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడును ఒప్పించి పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావడం



జరిగిందని అన్నారు.లింగాల కుడి కాలవల్లో పేరుకుపోయిన జమ్మూ, పూడికతీత పనులు కొనసాగుతున్నాయని,రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందించే చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. భూమయ్యగారిపల్లి పంప్ హౌస్ లో మోటార్లు కాలిపోవడం వల్లనే నీరు ఇవ్వడం ఆలస్యమైందని వెంటనే మోటర్లు రిపేర్ చేయించి గత ఐదు రోజులుగా నీటిని నిరంతరాయంగా పై ప్రాంతాలకు తరలిస్తున్నామని అన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల్లో ధైర్యం పెరిగి సాగు విస్తీర్ణం కూడా పెరిగిందన్నారు.అనంతరం హనుమంతరెడ్డి, ఓబుల్ రెడ్డి యాదవ్ మాట్లాడుతూ మీ కాంట్రాక్టర్ రాఘవ రెడ్డి ప్రజల డబ్బులు తీసుకుని ఇళ్లను అసంపూర్తిగా వదిలేయడం బాధ్యతారాహిత్యమన్నారు. ప్రజలకు సేవ చేయడం,అభివృద్ధి చేయడం టీడీపీకి కొత్త కాదని, వైసీపీ నాయకుల విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ముందు వైఎస్ఆర్సిపి నాయకులకూ చీమ నేత్తురు ఉంటే మీ కాంట్రాక్టర్ రాఘవరెడ్డికి చెప్పి పేదల ఇల్లు నిర్మిస్తానంటూ తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడమా లేక ఆ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించడమా అనేది తేల్చుకోవాలని సూచించారు.అనంతరం టీడీపీ నాయకులు కృపానగర్ లేఅవుట్‌లో అసంపూర్తిగా ఉన్న గృహాలను పరిశీలించారు.అక్కడే ఉన్న పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పేరుతో డబ్బులు తీసుకుని వైసిపి నాయకుడు రాఘవరెడ్డి మమ్మల్ని మోసం చేశాడని వెంటనే పనులు పూర్తి చేసి తమకు అప్పగించాలని ఏ పక్షంలో తమ డబ్బులు ఉన్న తిరిగి ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీటెక్ రవి - నోరు అదుపులో పెట్టుకో

**- పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేది లేదు**
**- మా అధినేత నాయకుడు జగన్మోహన్ రెడ్డిని మాట్లాడే అర్హత నీకు లేదు**
**- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ల సమావేశం**
**- బీటెక్ రవిపై ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం**





**పులివెందుల కదిలించే వార్త మే 25:**

తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం జగన్ క్యాంప్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ల సమావేశం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి వైఎస్ మధుసూదన్ రెడ్డి వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డిమాట్లాడుతూ బీటెక్ రవి తన నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలని పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి గౌరవం లేకుండా ఏకవచనంతో మాట్లాడటం సరికాదన్నారు.?గతంలో వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో బీటెక్ రవి తన ఎమ్మెల్సీ పదవిని అమ్ముకోవడానికి సిద్ధపడ్డారని అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.?నువ్వు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే ఢిల్లీకి వెళ్లి విజయసాయి రెడ్డి ని కలిసి తన ఎమ్మెల్సీ పదవిని రూ.12 కోట్ల రూపాయలకు అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నానని మీ పార్టీలో చేర్చుకుంటారా అని అడిగావు,కానీ అలాంటి నీచమైన రాజకీయాలను జగన్ ఎప్పుడూ ప్రోత్సహించరు కాబట్టే నిన్ను తిరస్కరించారు.ఒకవేళ చేర్చుకోకపోతే రాజీనామా చేసి బీజేపీలోకి వెళ్తానని కూడా చెప్పావు అని అవినాష్ రెడ్డి గుర్తు చేశారు.మండలి రాజీనామాలపై కూడా ఆయన స్పందిస్తూ ప్రస్తుతం వైఎస్ఆర్సిపికి చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్సీతో కోట్ల రూపాయలు ఆశ చూపి రాజీనామాలు చేయించారని కానీ అక్కడ మండలి చైర్మన్ మంచివాడు కావడం వల్ల ఆ రాజీనామాలను ఆమోదించలేదన్నారు.గతంలో పదవిని అమ్ముకునే స్థాయి నుంచి ఈరోజు కోట్లు పెట్టి పదవులు కొనుక్కునే స్థాయికి బీటెక్ రవి వచ్చారంటే బీటెక్ రవి పులివెందులకు ఏ స్థాయిలో కన్నం వేశారో,ఇసుక దొంగతనాలు చేసి ఎలా బతికారో ప్రజలంతా అర్థం చేసుకోవాలని వైఎస్ అవినాష్ రెడ్డి దుయ్యబట్టారు.?అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా దోపిడీ చేసిన చరిత్ర బీటెక్ రవిదని ఆయన విమర్శించారు. చక్రాయపేట,వేముల మండలాల నుంచి బెంగళూరుకు ప్రతిరోజూ వందలాది టిప్పర్ల ద్వారా ఇల్లీగల్‌గా దోపిడీ సాగించారని, ఆ ప్రాంత ప్రజలందరికీ ఈ విషయం స్పష్టంగా తెలుసని అన్నారు.అలాంటి వ్యక్తి ఈరోజు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.?వైఎస్సార్సీపీ కార్యకర్తలు,నాయకులు ఎవరూ ఇలాంటి విమర్శలకు అధైర్యపడాల్సిన అవసరం లేదని అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.?ఎదుటివారు ఎంతగా అవమానించినా,బాధ పెట్టిన మన సమయం తప్పకుండా వస్తుందని పేర్కొన్నారు.?ఆ సమయం వచ్చినప్పుడు కక్ష సాధింపు చర్యలకు పోకుండా ప్రజలకు మరింత మంచి చేసి మన కసిని నిరూపించుకుందామ న్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చి,పులివెందుల ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో , మున్సిపల్ ఇంచార్జీ చవ్వ దుష్యంత్ రెడ్డి,మధు సుధన్ రెడ్డి,వజ్రా భాస్కర్ రెడ్డి,జోనల్ ఇంచార్జీ భరత్ రెడ్డి,జిల్లా అబ్జర్వర్ కొండూరు అజయ్ రెడ్డి,తాలూకా అబ్జర్వర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు అన్ని మండలాల నాయకులు,కార్యకర్తలు బుత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బడి పండుగ కార్యక్రమం.

**వేంపల్లె కదిలించే వార్త మే 25**

స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేంపల్లె నందు నిర్వహించిన బడి పండుగ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమం దేశాని గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి పునాది వంటివని అన్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయబడుతుందని, శాస్త్రీయ ఆధారిత విద్యాభ్యాసం, ప్రతిభ ప్రోత్సాహకాలు, తల్లికి వందనం నగదు ప్రోత్సాహక బహుమతి, విద్యా కానుక, చికరమైన మధ్యాహ్నం ప్రజలకు అనేక రకాల ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తెలిపారు. మండల విద్యాధికారి-2 స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ "బడి పండుగ" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ,



నైతిక విలువలు, ఎన్సిసి మరియు స్కౌట్ సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది మరియు డ్వాక్రా సంఘ సభ్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు విద్యుత్ వేళలు మార్చు చేయాలి.

**వేంపల్లె కదిలించు వార్త మే 25** రైతులకు ఇబ్బందులను తొలగించేందుకు విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని ఇడుపులపాయి, అలిరెడ్డిపల్లె, కుమ్మరాంపల్లె, తూపల్లె గ్రామాలకు చెందిన రైతులు కోరారు. సోమవారం విద్యుత్ ఎఇ బాల దస్తగిరిని మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ రెడ్డి, ఇడుపులపాయి మాజీ ఉప సర్పంచ్ శంకరయ్య, గంగధర్, మాజీ సర్పంచ్ బడ్డెన్నలు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం అలిరెడ్డిపల్లె, కుమ్మరాంపల్లె, తూపల్లె, ఇడుపులపాయి ప్రాంతాల్లో వరి నారు పనులు జరుగుతున్నాయాని కాబట్టి విద్యుత్ సరఫరాను రైతులకు ఉండే విధంగా సరఫరా చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అవుతున్నదని దీంతో వరి పైరు వేస్తే రైతులకు ఇబ్బందిగా మారిందని ఎఇ దృష్టికి తెచ్చారు. కాబట్టి రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తే ఇబ్బందులు తొలిగి పోతాయాని తెలిపారు కాబట్టి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని కోరారు. చక్రాయపేట మండలంలో కూడ వరి పంట సాగు చేసే రైతులకు విద్యుత్ సరఫరాలో వేళాలు మార్చాలని తెలిపారు. దీంతో విద్యుత్ ఎఇ కూడ స్పదించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు



ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## నారా లోకేష్ కలిసిన ఎమ్మెల్యే , పుత్తా



కమలాపురం కదిలించే వార్త (మే 25)

అమరావతిలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు మంత్రి నారా లోకేష్ ను పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మరియు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సం బంధించిన పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన యువనేతకు నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.


## ముస్లిం పెద్దలు, ఇమామ్లతో శాంతి కమిటీ సమావేశం

**....గోవులను, చిన్న దూడలు, చిన్న ఎడ్లను కానీ వధిస్తే చట్టపరమైన కఠిన చర్యలు....**

**- ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి**



కమలాపురం కదిలించే వార్త మే 25



ఈ నెల 28న జరగనున్న బక్రీద్న పండుగ సందర్భంగా గోవులను కానీ వాటి చిన్న దూడలు, చిన్న ఎడ్లను కానీ వధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారశీ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో మండలంలోని ముస్లిం పెద్దలు, ఇమామ్లతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మార్వో మాట్లాడుతూ పురపాలిక పరిధిలో పాత స్టేట్ బ్యాంకు ఎదుట 500 మంది, అక్ష నగర్ మసీదు వద్ద 2 వేల మంది ముస్లిం సోదరులు హాజరవుతారని అక్కడ శుభ్రం చేయించి, శుద్ధి నీరు ఏర్పాటు చేసి, ప్రార్థనలకు అనుకూలవాతావరణాన్ని కల్పించాలని కమిషనర్ అలీ ఖాన్ కు సూచించారు. అలాగే పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, కోగటం, గంగవరం, విభరాపురం గ్రామాల్లోని ఈద్గాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూడటంతో పాటు తాగు నీరు ఏర్పాటు చేసేలా చూడాలని ఎంపీడీవో కిజియాకు సూచించారు. ఏది ఏమైనా బక్రీదు పండుగను కలసి మెలసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుతున్నామన్నారు. ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ గోవులు, వాటి దూడలు, చిన్న ఎడ్లను వధిస్తున్నట్లు తెలిస్తే మా దృష్టికి తెస్తే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కిరణ్మయి కమలాపురం నగర పంచాయతీ మేనేజర్, ఎం.ప్రశాంతి రాణి వార్డు పారిశుధ్యం మరియు పర్యావరణ కార్యదర్శి ,తెదేపా జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, వార్డు కౌన్సిలర్ బాబుల్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

**- డీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్**

కడప మే. 25 కదిలించే వార్త



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విడిగా అడ్మిషన్లు చేస్తూ ఉన్నారు. జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. నారాయణ, చైతన్య భాష్యం ఎడిఫై స్కూళ్లలో టీచర్లను మాస్కాంపింగ్ తిప్పుతూ పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్దకు వెళ్లి పిల్లల తల్లిదండ్రులను మభ్యపెట్టి ఐఐటి సీబీఎస్సీ అని చెప్పి వారి దగ్గర వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ ఉన్న అడ్మిషన్ ఫీజు 10000 నుంచి 13 వేల వరకు వసూలు చేస్తున్నారు. కేవలం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మాత్రమే అడ్మిషన్ ఫీజు 14వేల రూపాయలు వసూలు చేస్తూ ఉన్నారు. నర్సరీకి పిల్లల తల్లిదండ్రులను మభ్యపెట్టి మోసం చేస్తూ ఉన్నారు కనీసం మౌలిక సదుపాయాలు లేకపోయినా రకరకాల పేర్లతో ప్రచారం చేస్తూ పాంప్లెట్లు పంచుతూ అకాడమిక్ స్టార్ట్ కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తూ పిల్లల తల్లితండ్రుల దగ్గర నుంచి వారి రక్తం తాగడమే లక్ష్యంగా పెట్టుకొని చదువును కేవలం మధ్యాహ్నం భోజనం మేమే పెడతామని చెప్పి నర్సరీ చదివే పిల్లోని దగ్గర నుంచి 70 రూపాయలు నుంచి 100 రూపాయలు వసూలు చేయడం చాలా బాధాకర విషయం ఆవేదన వ్యక్తం చేశారు. వీరి లక్ష్యం డబ్బులతో వ్యాపారం చేయడమే వాళ్ళ లక్ష్యంగా చేయడం చాలా అన్యాయకరం అధికారులు ఇవన్నీ తెలిసి కూడా నిమ్మకు నీరెక్కినట్టుగా వివరిస్తున్నారు. ఇప్పటికైనా వారు నిద్ర లేచి వాటిని పరిశీలించి చర్యలు తీసుకొని స్కూల్లో గుర్తింపు రద్దు చేయాలని డీఎస్ఎఫ్ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డి ఎస్ ఎఫ్ ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, నంద, ఆకాష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కడప పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త అధ్యాయం..

**- 'ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్'కు శంకుస్థాపన.**



కడప మే 25 కదిలించే వార్త

రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక విప్లవానికి శ్రీకారం చుడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించిన ఎమ్మెస్ఎంఇ ప్రాజెక్టులలో భాగంగా.. కడపలో కీలక అడుగు పడింది. కడప నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, సరోజినీ నగర్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్లాట్టెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నకు శంకుస్థాపన చేసే అధికారిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు.స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, చిన్న తరహా పరిశ్రమలకు ఎమ్మెస్ఎం ఈ అధునాతన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కడప నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# రైతులు బాలకృష్ణమూర్తి,వెంకట్రామిరెడ్డి ల ఆత్మహత్యలు బాధాకరం.

**- చంద్రబాబు ప్రభుత్వానికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలి.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 25 పులివెందుల మండలం, ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు బాలకృష్ణ మూర్తి,మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన రైతు అవుల చిన్న వెంకటరామిరెడ్డి ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన 42 సంవత్సరాల బాలకృష్ణమూర్తి అనే రైతు అరటి పంట వేసి నష్టపోయి అప్పుల బాధతో గడ్డి మందు త్రాగి శనివారం పొలంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది చాలా బాధాకరమని తులసి రెడ్డి అన్నారు. అదేవిధంగా మైలవరం మండలం తొర్రివేముల గ్రామానికి చెందిన అవుల చిన్న వెంకటరామిరెడ్డి అనే 52 సంవత్సరాలు రైతు అప్పుల బాధ కారణంగా ఆదివారం జమ్మలమడుగులో పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలతో నైనా చంద్రబాబు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని,పంట పండించడం ఒక ఎత్తు,మార్కెటింగ్ చేసుకోవడం మరో ఎత్తు అన్నట్లుగా వ్యవసాయం తయారైంది.పంట కొనేవారు లేరు, అడిగేవారు లేరు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవడం లేదు.గిట్టుబాటు ధర కల్పించడం లేదు. రోమ్ నగరం తగలబడి పోతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లు కూటమి ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా ఉంది. మొక్కజొన్న, జొన్న, ఉల్లి, టమోటో,బుడ్డ శనగ, అరటి, చీనీ, మిర్చి, పొగాకు, పసుపు,మామిడి ఇలా ఏ పంటకు గిట్టుబాటుధరలు లభించడం లేదు.వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.వ్యవసాయము దండుగ అనే వాతావరణం వచ్చింది. పంటల బీమా పథకం అమలు కావడం లేదు . సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగింది. పావలా వడ్డీ పథకానికి పాడె కట్టడం జరిగింది.డ్రిప్ ఇరిగేషన్ అంతంత మాత్రమే.మాటల్లో తప్ప చేతుల్లో ప్రభుత్వం రైతును ఆదుకోవడం లేదు.అటు ప్రకృతి వైపరీత్యాలు,ఇటు ప్రభుత్వ వైఫల్యాలతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసుకుంటూ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చుతూ ఉంది. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు ఏడ్చిన రాజ్యం --ఎద్దు ఈడ్చిన సేద్యం బాగుపడవు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయ, పండ్ల తోటలు, సాగునీటి,మార్కెటింగ్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా చూడాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని,అప్పుల బారి నుండి రైతులను కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.2008లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు తర్వాత ఏ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ చేయలేదు.కనీసం ఇప్పుడైనా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రకటించి రైతులను రుణ విముక్తులను చేయాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లెం విజయ్ భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు పాల్గొన్నారు.

# వాయిదాల పద్ధతిలో ప్రజల సంపద దోపిడీ -- పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించాలి.

**- బాదుడు పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు**

**- ఎన్.డి. విజయజ్యోతి, డీసీసీ అధ్యక్షురాలు**



కడప మే 25 కదిలించే వార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై వాయిదాల పద్ధతిలో ఆర్థిక భారం మోపుతూ, ప్రజల సంపదను దోచుకుంటోందని వైఎస్సార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయజ్యోతి తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కడప నుండి విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ప్రపంచంలోని అనేక దేశాలు పెరిగిన ఇంధన ధరల భారాన్ని తగ్గిస్తూ ప్రజలకు ఉపశమనం కల్పిస్తున్న వేళ, భారతదేశంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం నిరంతర ధరల పెంపులతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మే నెలలో ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజలపై తీవ్రమైన భారం మోపిందన్నారు. మే 15, 2026న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు సుమారు రూ.3 చొప్పున పెంపు చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. మే 19న 90 పైసలు, అనంతరం మే 23న పెట్రోల్‌పై రూ.0.87, డీజిల్‌పై రూ.0.91 పెంచగా, మే 25న మళ్లీ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 చొప్పున ధరలు పెంచినట్లు సమాచారం వెలువడిందన్నారు. ఈ విధంగా కేవలం రెండు వారాల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు సుమారు రూ.7.5 వరకు పెరగడం సామాన్య ప్రజల నడుం విరిచే చర్యగా అభివర్ణించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మారుతున్నాయని చెప్పుకుంటూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతుండగా, భారీ ఎక్సైజ్ సుంకాలు మరియు రాష్ట్రాలపై ఒత్తిడి ద్వారా పన్నుల వసూళ్లను కొనసాగిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం దేశంలోనే అత్యధిక ఇంధన ధరలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా మారిందని, అధిక వ్యాట్ కారణంగా రవాణా చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ధరలు సగటున లీటరుకు రూ.113 దాటిన పరిస్థితి ఉందని, ఇది రైతులు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాలను తగ్గించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల జేబులు ఖాళీ చేస్తూ ప్రభుత్వాలు ఖజానాలు నింపు కోవడం సిగ్గుచేటు. ఇంధన ధరల పెరుగుదల వల్ల అన్ని రంగాలపై ద్రవ్యోల్బణ ప్రభావం పడుతోంది. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఆమె స్పష్టం చేశారు.

# తిరుపతి జిల్లా పి.జి.ఆర్.ఎస్

**- ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని జిల్లా ఎస్పీ స్పష్టం.**

**- సమస్యలపై తక్షణ స్పందన సుమారు 85 మంది ఫిర్యాదుదారుల వినతుల పరిశీలన.**

**- త్వరిత పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.**

తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 25 మే

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు స్వయంగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విని, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కార మార్గాలను వివరించి, వారికి ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో సుమారు 85 మంది ఫిర్యాదుదారులు వివిధ అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించారు.అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు వెంటనే పంపించి, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా



సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆధనపు ఎస్పీలు రావిమనోహరచారి శాంతి భద్రతలు శ్రీనివాలుసులు క్రైమ్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ప్రతి నియోజకవర్గానికి ఒక మీవీజు పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**- MSME పార్క్ ఏర్పాటుతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది**

**- పార్క్ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి**

**- వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ**

తిరుపతి కదిలించే వార్త 25 మే

వెంకటగిరి నియోజకవర్గంలోడక్కిలి లో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నియోజకవర్గానికి ఒక పార్క్ ఏర్పాటు లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడతల వారీగా కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 35 నియోజకవర్గాల్లో మీవీజు పార్కుల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా, తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం సింగనపల్లి గ్రామం నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, వెంకటగిరి ఎమ్మెల్యే కె.రామకృష్ణ తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడతలో 35 నియోజకవర్గాల్లో మీవీజు పార్కుల శంకుస్థాపన కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జిల్లా నుండి ప్రారంభించారని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం సంగనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక పార్కును, అలాగే చంద్రగిరి నియోజకవర్గంలోని మంగళం టౌన్ పరిధిలో అత్యాధునిక ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు పార్కులతో కలిపి తిరుపతి నియోజకవర్గం మినహా జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో పార్కుల శంకుస్థాపనలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు.ఈ పార్కులకు అవసరమైన ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయిన రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సదుపాయాలు, ట్రీట్మెంట్ ప్లాంట్లు తదితర మౌలిక వసతులను ఆధ్వర్యంలో సుమారు రూ.11 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తైన అనంతరం స్థానిక మండలాలు, నియోజకవర్గాల్లోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన ప్లాట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. స్థానిక నిరుద్యోగ యువత, రైతులు గ్రూపులుగా ఏర్పడి చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పార్కుల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా ఆదాయ వనరులు కూడా విస్తరించనున్నాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, పారిశ్రామిక యూనిట్లు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి త్వరలోనే పనులు



ప్రారంభమవుతాయని మీడియా ముఖంగా తెలియజేశారు. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం డక్కిలి మండలంలో ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ లైన ఐఐటి, ఐజర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విద్యా సంస్థలకు సమీపంలో నవోదయం విద్యా సంస్థ ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులు స్ఫూర్తి పొంది ఎదుగుతారన్న ఉద్దేశంతో డక్కిలి మండలంలో నవోదయం విద్యా సంస్థకు భూమి సేకరించి, అనుమతుల కొరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలో కార్యరూపం దాలుస్తుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావాలని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో గ్రామ, మండల రూపు రేఖలు మారుతాయని, భవిష్యత్తులో యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. డక్కిలి మండలంలో జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధికి సుమారు రూ.1.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుతో వెనుకబడిన మండలాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన మహోన్నత కార్యక్రమమైన మీవీజు పార్క్ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. పార్కుల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ బాను ప్రకాష్ రెడ్డి, ~~ఖా××జ జోన్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, టెక్కలి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గోమాతను రక్షిద్దాం గోమాతను పూజిద్దాం.

**- ప్రమాదానికి గురైన ఆవును రక్షించిన పంచాయతీ సిబ్బంది.**



వేంపల్లె కదిలించే వార్త మే 25



వేంపల్లె లో సోమవారం ప్రమాదవశాత్తు ఒక ఆవు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో సైడ్ కాలవలో ఇరుక్కుపోవడం జరిగింది. ప్రమాదవశాత్తు సైడ్ కాలంలో ఇరుక్కుపోయిన ఆవు నరకయాతను గమనించిన స్థానికులు పంచాయతీ సిబ్బందికి తెలియజేయగా, పంచాయతీ అధికారి తక్షణమే స్పందించి తన 15 మంది పంచాయతీ సిబ్బందితో గోవును అపాయం నుండి రక్షించడం జరిగింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో పంచాయతీ సిబ్బంది చూపించే చొరవ ఎంతో మందికి స్ఫూర్తినిచ్చింది. పంచాయతీ ఈవో మాట్లాడుతు వేంపల్లె లో సైడ్ కాలువల పైన ఓపెన్ గా ఉన్న హోల్స్ లేకుండా వాటికి సంబంధించిన కాంట్రాక్టర్లు చర్య తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోమె అరాఫా కా రోజా రఖే

**.....ప్రభుత్వ భాజీ సయ్యద్ జాహిద్ హుసేన్**



కమలాపురం కదిలించే వార్త (మే 25)

ప్రతి ముస్లిం యోమె అర్ఫా కా రోజా (ఉపవాసం) బుధవారం తప్పని సరిగా ఉండాలని ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జాహిద్ హుసేన్ తెలిపారు. సోమవారం కమలాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. త్యాగానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండుగకు ముందు రోజు అనగా బక్రీద్ మాసం 9వ తారీకున ఈ ఉపవాసం ఉంటే గత సంవత్సరంతో పాటు వచ్చే ఏడాది పాటు పాపాలు తొలగిపోతాయని ఆయన వివరించారు. ఈ ఉపవాసం పాటించడం మహ్మద్ ప్రవక్త సున్నత్ అని, ప్రతి ముస్లిం బుధవారం రోజున ఉపవాసం పాటించాలని ఆయన వివరించారు. అలాగే గురువారం ఉదయం కమలాపురంలోని అక్సా నగర్లో 7.30కు, ఈద్గాలో 9.15కు ఈద్ నమాజ్ చదువుతారని, ముస్లిం సోదరులు ఏదో ఒక చోట తమ నమాజ్ ఆచరించాలన్నారు. నమాజ్ అనంతరం తక్షణం ఖుర్బానీ చేపట్టాలని ఆయన వివరించారు.

# నగరపాలక సంస్థకు 30వినతులు.

# ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 25 మే

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 21 మంది వినతులు సమర్పించగా, 9 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సంజీవయ్య నగర్ నందు రోడ్డును ఆక్రమించి టిఫిన్ దుకాణం నడుపుతున్నారు చర్యలు తీసుకోవాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, వాటర్ పన్ను ఎక్కువగా వస్తోంది పరిశీలించి పరిష్కరించాలని, ఐ ఎస్ మహల్ వద్ద గల తుడా అపార్ట్మెంట్ నందు కామన్ ఏరియా ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, తెలుగుగంగ నీరు సక్రమంగా సరఫరా చేయాలని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని, పాత అలిపిరి రోడ్డు నందు అక్రమ వ్యాపారాలు చేస్తున్నారు తొలగించాలని, నగరంలో పుట్ పాత్ లు లేక ప్రజలు, భక్తులు ఇబ్బంది పడుతున్నారు పరిష్కరించాలని, జగన్మాత చర్చి వద్ద కాలువ నుండి మురుగునీరు బయటకు వస్తోంది పరిష్కరించాలని, అబ్బన్న కాలనిలో రోడ్డులో ర్యాంపులు ఏర్పాటు చేయడంతో ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత.


**- కమిషనర్ ఎఫ్.ఏ.సి.శారదా దేవి.**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 మే

తిరుపతి రూరల్ లోపరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని గోదాదేవి మార్గం, గాంధీ భవన్, మంచినీళ్ళ కుంట తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22 వరకు నగరంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఒక్కో వారం ఒక్కో అంశంతో పారిశుద్య పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని అన్ని కాలువలు, కుంటలు శుభ్రం చేస్తున్నామని తెలిపారు. మన ఇల్లే కాకుండా పరిసరాలతో పాటు నగరాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు అందరూ కంకణబద్ధులు కావాలని అన్నారు. ప్రజలందరూ భాగస్వాములై స్వచ్ఛ తిరుపతి సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-146



మిత్రాణి సుఖదుఃఖేషు యాని తిష్ఠంతి నిత్యశః ।
తాన్యేవ నిజమిత్రాణి కాలే పరీక్ష్యతే నరైః ॥

తాత్పర్యం.

సుఖంలో తోడు నిలిచేవారు చాలామంది ఉంటారు. కష్టంలో తోడుండేవారే నిజమైన మిత్రులు. స్నేహం విశ్వాసంపై నిలవాలి. నిజమైన మిత్రుడు ధైర్యాన్ని ఇస్తాడు. మిత్రుత్వం పరస్పర గౌరవంతో బలపడుతుంది. స్వార్థసంబంధాలు ఎక్కువ కాలం నిలవవు. నిజమైన స్నేహమే అమూల్యమైన సంపద.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# 'కాలుష్యరహిత గోదావరి పుష్కరాలు' నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్

- గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్ చేపట్టాలి

- నిజాయతీగా కాలుష్య నివారణలో పనులు చేద్దాం

- సమస్య ఎక్కడుందో తెలుసుకుంటే ఆచరణ సులభం అవుతుంది

- ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థజలాల నిర్వహణకు వేగంగా ప్రత్యామ్నాయం అవసరం

శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థ జలాల నిర్వహణ జరగాలి


- గోదావరి పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి తీర కాలుష్యాన్ని, పుష్కర పనులను స్వయంగా పరిశీలించిన

- ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్











అమరావతి, కదిలించే వార్త, మే 25 :

'గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వండి. ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి' అని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను 'కాలుష్యరహిత గోదావరి' థీమ్ తో సాకారం చేసి నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 6 గం.కు శ్రీ పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. గోదావరి గట్ల సుందరీకరణ పనులు ఎంతవరకు వచ్చాయనేది, పుష్కరాల నేపథ్యంలో గట్లను ఎలా తీర్చిదిద్దబోతున్నది అధికారులు వివరించారు. ఈ సందర్భంగా చింతలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా రాజమహేంద్రవరం మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. నది తీరంలో జరుగుతున్న కాలుష్యం తీరును స్వయంగా చూశారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను వేరు చేసే విధానాన్ని చూశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలిస్తూ "గోదావరిలోకి రోజువారీ సుమారుగా 55 ఎం. ఎల్. డి. (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగునీరు వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ మురుగు నీటిని శుద్ధి చేసే విధానం శాస్త్రీయంగా జరగాలి. మురుగు నీటిని నేరుగా గోదావరిలోకి వదలడం వల్ల జలాలు కలుషితం అవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై దృష్టి సారించాలి. నిధులను సత్కార్యం కోసం వినియోగించుకుందాం గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడే, గోదావరి నది తీరాన్ని కాపాడే మంచి పనులకు ఉపయోగించుకోవాలి. మొదట కాలుష్యకారక అంశాలపై పూర్తిస్థాయి ఆడిట్ జరగాలి.. తర్వాత దానిని ఎలా అధిగమించాలి అనే అంశాల పట్ల దృష్టి సారించవచ్చు. కేవలం లెక్కలతో సరిపెట్టకుండా పూర్తి స్థాయి యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్దాం. కేంద్ర జల శక్తి ద్వారా ఎన్.ఆర్. సి. పి. నిధులు రూ. 416 కోట్లలో రూ. 95 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చాయి. ఈ నిధులతో కొత్త ట్రీట్మెంట్ ప్లాంట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాలి. పూర్తిస్థాయిలో మురుగు లేకుండా జలాలను గోదావరిలోకి విడిచిపెట్టి బాధ్యతను తీసుకోవాల"ని ఆదేశించారు.

## పేపర్ మిల్ కాలుష్యంపై ఆరా

ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య జలాలు గోదావరిలోకి విడుదల మీద ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆరా తీశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ శ్రీ కృష్ణయ్య నుంచి వివరాలు అడిగారు. ప్రస్తుతం పేపర్ మిల్లు ద్వారా బయటకు వచ్చే వ్యర్థాలను దూరంగా లంకల్లో విడిచి పెడుతున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆ కంపెనీ మరో ప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఆలోచిస్తుందని ఆయన తెలియజేశారు. ప్రత్యామ్నాయ పనులు వేగంగా జరిగేలా చూడాలని, అప్పటివరకు మరో శుద్ధి ప్లాంట్ నిర్మించుకునేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు.

## ఆసాంతం పరిశీలిస్తూ...

బోటులో ప్రయాణిస్తున్న దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే వరకు గోదావరి కాలుష్య నివారణకు తీసుకోబోతున్న చర్యలను శ్రీ పవన్ కళ్యాణ్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రత్యక్షంగా ట్రీట్మెంట్ ప్లాంట్ వద్దకు వెళ్లి వేరు చేస్తున్న వ్యర్థాలను సైతం చూశారు. ఆ వ్యర్థాలను ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి ప్రస్తుతం ఎలాంటి శాస్త్రీయ పద్ధతి ఉపయోగిస్తున్నారని వివరాలు అడిగారు. నూతన విధానాలు వస్తున్నాయని దానికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని అధికారులు సూచించారు. అక్కడి నుంచి నేరుగా పుష్కరాల పనుల సమీక్ష నిమిత్తం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయానికి శ్రీ పవన్ కళ్యాణ్ చేరుకున్నారు.

# ముత్యపుపందిరిపై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

- దివ్య ముత్యకాంతుల్లో ఆధ్యాత్మిక ప్రశాంతత నింపిన గోవిందుడు

- 26న కల్పవృక్ష, సర్వభూపాల వాహన సేవలు



**తిరుపతి కదిలించే వార్త 25 మే** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు ముత్యపు పందిరి వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అభయానుగ్రహాలు ప్రసాదించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభ మైన వాహనసేవలో గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాలు, వేదఘోషల నడుమ తిరుపతి మాడవీధులు భక్తిరసంతో పరవశించాయి. నిత్యాలంకార ప్రియుడైన శ్రీనివాసుడు ప్రతిరోజూ భిన్న అలంకారాలలో భక్తులను అలరిస్తుంటాడు. ముత్యపుపందిరిపై వెలసిన స్వామివారి దివ్య మంగళవిగ్రహం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. జ్యోతిషశాస్త్రంలో చంద్రునికి ప్రతీకగా భావించే ముత్యం చల్లదనానికి, శాంతికి సంకేతం. సముద్రగర్భం ప్రసాదించిన అమూల్య రత్నాలైన ముత్యాల కాంతుల మధ్య నిలిచిన శ్రీహరి దర్శనం భక్తుల తాపత్రయాలను తొలగించి, జీవితాల్లో ప్రశాంతతను, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందనే విశ్వాసం భక్తుల్లో వెల్లివిరిసింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి,



ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీ ఆర్. శ్రీనివాసరావు, సూపరిం టెండెంట్లు శ్రీ శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, శ్రీ రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష సమావేశం

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 25 మే**

తిరుపతిలో కలెక్టరేట్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, ఇఖణూ పరిధిలో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నగర అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఞ్రా××జ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువుల్లో పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా శాఖల అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలన్నారు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ శారదా దేవి, పంచాయతీ అధికారి సుశీలా దేవి, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ఞ్రా××జ జోన్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఎస్ ఈ ఆర్ అండ్ బి రాజా నాయక్, సివిల్ సప్లై అధికారి రాజు, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా , గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, ఉద్యాన శాఖ అధికారి శివకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు. సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణవనం బ్రహ్మోత్సవాల విజయానికి సమన్వయంతో పనిచేయాలి

- భక్తులకు సౌకర్యాలే ప్రథమం

- బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- గరుడసేవ, రథోత్సవాలకు ఘన ఏర్పాట్లు : జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం



**తిరుపతి రూరల్ కదిలించే వార్త 25 మే**

నారాయణవనంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమష్టి కృషితో అత్యంత వైభవంగా నిర్వహించాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, మే 28న జరిగే ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. జూన్ 1న గరుడవాహన సేవ, జూన్ 4న రథోత్సవం మరియు కళ్యాణోత్సవం, జూన్ 5న చక్రస్నానం బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన, వైభవోపేతమైన ఘట్టాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీవారి కల్యాణోత్సవంను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. ఆలయ రథం స్థితిని పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని, వాహన సేవలకు అవసరమైన తండ్లు, ఘటాటోపం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని స్కౌట్స్, శ్రీవారి సేవకులను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలు, ఆలయానికి అవసరమైన ఇత్తడి పాత్రలు, పోటు కార్మికుల ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూల్ పెయింటింగ్, త్రాగునీటి సదుపాయాలు, రంగవల్లులు, డ్రైనేజీ, పారిశుధ్య పనులను పూర్తి చేయాలని తెలిపారు. రద్దీ రోజుల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, పెండింగ్ ఇంజినీరింగ్ పనులను మే 27వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నారాయణవనంలో భక్తి పారవశ్యాన్ని మరింత పెంపొందించాలని జెఈవో పేర్కొన్నారు. అనంతరం జెఈవో మాడవీధులు, ఇంజినీరింగ్ పనులను పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, డిప్యూటీ ఈవో సెల్వం, విజివో గిరిధర్, ప్రధాన వైద్యాధికారి డా. ఎస్. కుసుమ కుమారి, ఎస్ ఈ -3 జయరాం నాయక్, డీఈలు శ్రీమతి సరస్వతి, శ్రీ రవిశంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, మే 25:**


– ఆయా శాఖల పరిధిలో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్– ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), సెన్సెస్, ఎన్ఆర్ఈజిఏ, మ్యుటేషన్స్, డిఆర్డీఏ పథకాలు, ఏపిఎంఐపి, హౌసింగ్, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ కలెక్టర్, డిఆర్ఓ మాలోల తో కలిసి సమీక్ష నిర్వహించారు.– లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈనెల 30 తేదీన జనగణ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో ప్రజలందరూ కచ్చితంగా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళిక ల రూపొందించడంలో జనగణ ఎంతో దోహదపడుతుందన్నారు. హౌసింగ్ పరిధిలో పీఎంఏవై





అర్బన్ ఇళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందులో ఎల్ఎల్, ఆర్ఎల్ ఇళ్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పురోగతి తక్కువగా ఉందని, కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజిఏ కింద రోజు మరింత ఎక్కువ కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో కూలీలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జలధార ప్రాజెక్టుకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పనులను గుర్తించడం చేయాలని, పనుల గుర్తింపు, పనుల పరిశీలన వేగవంతంగా చేపట్టాలన్నారు. పనుల మంజూరు చాలా తక్కువగా ఉందని, ఇందులో మరింత పురోగతి వచ్చేలా చూడాలని సూచించారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో బుల్లెట్ లింగమయ్య సేవా కార్యక్రమాలు

**- జేసీ ప్రభాకర్ రెడ్డికి వాల్మీకి మహర్షి జ్ఞాపిక అందజేసిన బుల్లెట్ లింగమయ్య**





**తాడిపత్రి, కదిలించే వార్త, మే 25:**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడాయి. ఈ సందర్భంగా శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు, సంఘాల ప్రతినిధులు కలిసి జేసీ ప్రభాకర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుల్లెట్ లింగమయ్య ప్రత్యేకంగా వాల్మీకి మహర్షి ఫోటో జ్ఞాపికను జేసీ ప్రభాకర్ రెడ్డికి అందజేసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి శ్రీనివాసపురంలోని శ్రీ సాయి కృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, కురుకుంట్ల అనంతపురం అనాధాశ్రమంలో కూడా అన్నదానం చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుష్ప నారాయణ రెడ్డి, శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ ఉపాధ్యక్షుడు బోడాయిపల్లి ఆది, వాల్మీకి సంఘ నాయకుడు చిన్న, ఎమ్మార్పీఎస్ నాయకుడు సాయికుమార్, రైతు సంఘం నాయకుడు నీలకంటేశ్వర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ నాయకుడు గంగరాజు, యాడికి రంగయ్య, యాడికి బొట్టు శేఖర్, వరదాయపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. వాల్మీకి సంఘాలు, బీసీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జేసీ ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఈ సైకిళ్లతో ఆరోగ్యం, ఆర్థిక ప్రయోజనం

**- కాలుష్య నివారణ, ఇంధన పరిరక్షణ కోసం ఈ-సైకిళ్లు వాడండి**

**- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**- మెప్మా ఆధ్వర్యంలో 20మందికి ఈ-సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




**అనంతపురం, కదిలించే వార్త, మే 25 :**



ఈ సైకిళ్లతో ఆరోగ్యంతో పాటు ఆర్థిక ప్రయోజనం ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన ఈ-సైకిళ్లను పంపిణీ చేశారు. మెప్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఈ-సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం మహిళలతో కలిసి వాటిని నడుపుతూ సైకిళ్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈ-సైకిళ్లకు సబ్సిడీతో అందిస్తున్నట్టు తెలిపారు. మొత్తం రూ.35వేల రూపాయల విలువ చేసే సైకిల్ కు రూ.24వేలు చెల్లించాల్సి ఉంటుందని.. రూ.11వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. ఇటీవల ఇంధన ధరలు పెరగడం, కొరత, కాలుష్యం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఎవరైనా సరే సైకిల్ కొనుగోలు చేస్తే.. రూ.11వేలు సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ సైకిల్ సాధారణ ఎలక్ట్రిక్ బైక్ లాగానే 40కి.మీల వేగంతో ఉందన్నారు. విద్యార్థులు, యువతకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయని వీటిని ప్రతి ఒక్కరూ వినియోగించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



# జగన్ ది రౌడీ రాజకీయం ... చంద్రబాబుది ప్రజా పాలన

**- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- 31మందికి రూ.39.33లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- రెండేళ్లలో 596మందికి 6కోట్లకు పైగా సాయం చేశామన్న దగ్గుపాటి**

**- జగన్ విద్య, వైద్యం విషయంలో పూర్తిగా విఫలమయ్యారన్న ఎమ్మెల్యే**

**అనంతపురం, కదిలించే వార్త, మే 25 :**

జగన్ ది రౌడీ రాజకీయమైతే.. ముఖ్యమంత్రి చంద్రబాబుది ప్రజాపాలన అని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 30 విడతలో భాగంగా 31మందికి రూ.39.33 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 596 మందికి రూ.6కోట్లకు పైగా సాయం చేసినట్లు వివరించారు. గత ఐదేళ్లలో కనీసం కోటి రూపాయల సాయం కూడా అందలేదని విమర్శలు చేశారు. జగన్ విద్య, వైద్యం, మౌళిక సదుపాయాల విషయంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. గత ఐదేళ్లలో సాగిన రౌడీ రాజ్యంతో ప్రజలు, పెట్టుబడిదారులు భయానక పరిస్థితుల్లో గడిపారన్నారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో రెండేళ్లలోని 25లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20లక్షల ఉద్యోగుల కల్పన అన్నది రెండేళ్లలోనే పూర్తి చేసి చూపించారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంతో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చారని అన్నారు. ఒకప్పుడు హైదరాబాదులో హైటెక్ సిటీ నిర్మించి




సాఫ్ట్ వేర్ రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఊతమిచ్చారన్నారు. ఈ రోజు ప్రతి ఇంట్లో ఒక సాఫ్ట్ వేర్, ప్రతి గ్రామంలో 20 మంది విదేశాల్లో పని చేస్తున్నారన్నారు. పుట్టపర్తికి యుద్ధ విమానాల తయారీ కేంద్రాన్ని తీసుకొచ్చారన్నారు. 5వ జనరేషన్ స్టెల్త్ యుద్ధ విమానాలు జిల్లాలో తయారవుతున్నాయంటే.. అది మనకు గర్వకారణం అన్నారు. గతంలో కియా పరిశ్రమ ద్వారా 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఓ ఎంపీ బెదిరింపుల వల్ల కియా పరిశ్రమ అనుబంధ పరిశ్రమలు రాకుండా పోయాయన్నారు. హంద్రీనీవా కాలువ గతంలో 1800 క్యూసెక్కులతో ఉండేదని, 3800 కోట్ల రూపాయల ఖర్చు చేసి 3800 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచారన్నారు. దీని ద్వారా కుప్పం వరకు నీరు వెళుతున్నాయన్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు 30వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# అనంతలో డాక్టర్ భరత్ భూషణ్ పుట్టినరోజు వేడుకలు: REF ఉద్యోగుల సంఘం



అనంతపురం, కదిలించే వార్త, మే 25 :

బహుజన మేధావి, విద్యా విప్లవకారుడు తెలుగు రాష్ట్రాల ఆధునిక అంబేద్కర్ గా పిలువబడే డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్ 73వ పుట్టినరోజు వేడుకలను రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్ర కేక్ కట్ చేస్తూ ఆయన సేవలు గురించి గుర్తు చేసుకుంటూ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది కార్యక్రమంలో =జుఖీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు వలిగొండ రామకృష్ణ, రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టీచర్ అంజనేయులు సచివాలయం ఉద్యోగులైన రాజయ్య శ్రీకాంత్ ఆయన సేవలను కొనియాడారు. భరత్ భూషణ్ ఈ సమాజం మెరుగుపడుటానికి ఆయన చేసిన సేవలను కులం మతం వర్గం లింగ భేదం లేకుండా తన సొంత డబ్బులను ఖర్చు చేస్తూ పేద విద్యార్థులకు పేద నిరుద్యోగులకు, యూపీఎస్సీ మరియు ఏపీపీఎస్సీ వివిధ సెంట్రల్ సర్వీస్ బ్యాంకింగ్ సెక్టార్ లాంటి రంగాల్లో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఆర్థిక సహాయంగా అందిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నతమైన వ్యక్తిగా ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో ఆయన్ని కొనియాడుతారు ఈరోజు దేశవ్యాప్తంగా ×ూూ శ్రూ,గ్రూప్ వన్, గ్రూప్ టు ఎంబిబిఎస్, డాక్టర్లు ఇంజనీర్లను విదేశీ విద్య కు సహకారం అందించడంలోనూ ఎనలేని సేవలు అందించారు.

# ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వడ్డే సిమెంట్ పోలన్న రాష్ట్ర కార్యదర్శి పరిశీలకుడు





పత్తికొండ,మద్దికెర మండలం, కదిలించే వార్త మే 25:

కర్నూలు పత్తికొండ నియోజకవర్గం మద్దికేర మండలంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (MSME) అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ లోన్లు మరియు పార్క్ శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాంబాబు తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పరిశీలకుడు వడ్డే సిమెంట్ పోలన్న హాజరై పార్క్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎం ఎస్ ఎం.ఈ రుణాలు, సబ్సిడీ పథకాల ద్వారా యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్వయం ఉపాధి రంగాన్ని బలోపేతం చేసే విధంగా ఎంఎస్ఎంఈ పార్కులు, రుణ పథకాలు అమలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని, చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పరిశ్రమల స్థాపనలో ముందుకు రావాలని, ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక వేత్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు 'తమది కాని' భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని 'జింగు' స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హరూకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో 'పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా' ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. 'ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో 'సాహిత్యం' లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?' అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. 'మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ' ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన 'హియర్ ద విండ్ సింగ్' నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా 'ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్' నవలకు 'పులిట్జర్' గెలుచుకుంది. 'నేమ్‌సేక్'తో మరింత పేరొచ్చింది.

